క్లుప్తంగా

చరిత్ర పరిశోధకుడికి డాక్టరేట్

వైవీయూ: యోగి వేమన విశ్వవిద్యాలయం చరిత్ర, పురావస్తు శాఖ పరిశోధక విద్యార్థి పి. నగేష్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదానం చేసింది. ఆ శాఖ ప్రొఫెసర్ కంకణాల గంగయ్య పర్యవేక్షణలో ×అనంతపురం జిల్లాలో రాక్ ఆర్ట్ పై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పించారు. దీంతో ఈయనకు డాక్టరేట్ ప్రదానం చేశారు.

నేడు ఇంటింటా ప్రచారం

వీరపునాయునిపల్లె: మండలంలోని లింగాల, గోనుమాకులపల్లె, నేలతిమ్మాయపల్లె, అయ్యవారిపల్లెలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 7.30 గంటలకు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి అయ్యవారిపల్లె, లింగాల గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించనున్నారన్నారు. అలాగే మధ్యాహ్నం 3గంటలకు ఎమ్మెల్యే సోదరుని కుమారుడు క్రిష్ణసాయిరెడ్డి గోనుమాకులపల్లె, నేలతిమ్మాయపల్లెలో ప్రచారం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

టిప్పు సుల్తాన్ సేవలు మరువలేనివి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ / కడప కోటిరెడ్డి సర్కిల్: టిప్పు సుల్తాన్ సేవలు ఎన్నటికీ మరువలేమని కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ షేక్ ఇసాక్ పేర్కొన్నారు. శనివారం నగరంలోని సైనిక నగర్‌లో టిప్పు సుల్తాన్ వర్ధంతి సందర్భంగా సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన మైసూరు పులి టిప్పు సుల్తాన్ ఆంగ్ల పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.

పచ్చదనం పెంపునకు కృషి



శిల్పారామంలో మొక్కనాటి నీరు పోస్తున్న శ్యాం సుందర్‌రెడ్డి, ఇతర అధికారులు

కడప కల్చరల్ : రాష్ట్ర శిల్పారామాల స్పెషల్ ఆఫీసర్ శ్యాం సుందర్‌రెడ్డి శనివారం కడప శిల్పారామాన్ని సందర్శించారు. ఆయన తోపాటు గ్రీనరీ డిపార్టుమెంట్ చీఫ్ మేనేజర్ పి.రాజేంద్రారెడ్డి కూడా శిల్పారామంలోని పచ్చికను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులిద్దరూ పచ్చిక బయలుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఆహ్లాదాన్ని మరింత పెంచేందుకు భవిష్యత్తులో మరింత కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో శిల్పారామాల రాష్ట్ర పాలనాధికారి ఎం.మునిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నె... వసతులతో వన్నె

చింతకొమ్మదిన్నె మండలం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. గ్రామీణ ప్రాంతాలు పట్టణాలుగా రూపు దిద్దుకుంటున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా మారుమూల గ్రామాలలో సైతం తారురోడ్లు, సిమెంట్ రోడ్లు ఏర్పాటు చేశారు. ప్రతి పంచాయితీలో గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి గాంధీజీ కన్న కలలను సాకారం చేస్తూ ప్రజల వద్దకే పాలన వచ్చింది. రైతులు మండల కేంద్రం చుట్టూ తిరగకుండా రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన సేవలు అందజేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కరంగా ఓవర్‌హెడ్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణాలు, వీధి లైట్లను ఏర్పాటు చేసి మోడల్ గ్రామాలుగా రూపుదిద్దారు.

– చింతకొమ్మదిన్నె

ఏళ్ల నిరీక్షణ ఫలించింది..

మండలంలోని బుగ్గలేటిపల్లె నుంచి బయనపల్లె మీదుగా నాగిరెడ్డిపల్లె గ్రామానికి అలాగే బుగ్గలపల్లె నుంచి రాజుల తాతయ్య గారిపల్లె గ్రామానికి రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండే వారు. ఈ గ్రామాల గుండా లింకు రోడ్లను రూ.2.90 కోట్లతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. గతంలో ఈ రోడ్లలో ప్రయాణించాలంటే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండేవారు. ప్రస్తుతం అన్ని రోడ్ల నిర్మాణాలు పూర్తి కావడంతో ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



బుగ్గలేటిపల్లె నుంచి నాగిరెడ్డి పల్లెకు వెళ్లే మార్గంలో ఏర్పాటుచేసిన తారు రోడ్డు

చింతకొమ్మదిన్నె మండల ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలు

పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	చేకూరిన లబ్ధి (రూ.)
అమ్మ ఒడి	4,492	20. 87కోట్లు
జగనన్న విద్యా దీవెన	2,671	8.63 కోట్లు
జగనన్న వసతి దీవెన	2,136	3.51 కోట్లు
జగనన్న విదేశీ విద్యా దీవెన	311	1.51 కోట్లు
వైఎస్సార్ రైతు భరోసా	3,719	17.67కోట్లు
వైఎస్సార్ ఉచిత పంటల బీమా	1,696	4.61 కోట్లు
వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు	1,721	53 లక్షలు
రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ	1,541	5.78 కోట్లు
వైఎస్‌ఆర్ మత్స్యకార భరోసా	281	1.18 కోట్లు
వైఎస్‌ఆర్ పెన్షన్ కనుక	5,588	50. 23కోట్లు
వైఎస్‌ఆర్ చేయూత	2,570	8.45 కోట్లు
వైఎస్‌ఆర్ ఆసరా	5,271	16.66 కోట్లు
వైఎస్‌ఆర్ సున్నా వడ్డీ	6,650	3.94 కోట్లు
వైఎస్‌ఆర్ కాపు నేస్తం	230	93 లక్షలు
వైఎస్‌ఆర్ ఈ బీసీ నేస్తం	887	2.70 కోట్లు
వైఎస్‌ఆర్ కళ్యాణమస్తు	128	16 లక్షలు
ఆరోగ్యశ్రీ	2,022	8.70 కోట్లు
డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్య ఆసరా	1047	1.10 కోట్లు
పేదలందరికీ ఇల్లు	859	8.84 కోట్లు
వైఎస్‌ఆర్ బీమా	90	1.32 కోట్లు
వైఎస్‌ఆర్ వాహన మిత్ర	638	1.83 కోట్లు
వైఎస్‌ఆర్ నేతన్న నేస్తం	1,050	97 లక్షలు
జగనన్న చేదోడు	338	57లక్షలు
కోవిడ్ సహాయం	9,417	94 లక్షలు
జగనన్న తోడు	1,088	5 లక్షలు
ఇంటి స్థలాలు	954	23.46 కోట్లు
జగనన్న విద్యా కానుక	2,614	1.83 కోట్లు

మారుమూల గ్రామాలకు మహర్దశ..

మారుమూల గ్రామాల్లో లింకు రోడ్లతో పాటు డ్రైనేజీ కాల్వలు ఏర్పాటు చేయడంతో మహర్దశ వచ్చింది. మండలంలోని మూలవంక నుంచి కొత్తపేట, గంగమ్మ ఆలయం, లక్కిరెడ్డిపల్లి, లింగారెడ్డి పల్లెలో పాటు దౌలతాపురానికి దాదాపు 5 కిలో మీటర్ల మేర రూ.3 కోట్లతో నిర్మాణాలను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చారు.

– గ్రామీణ ప్రాంతాల్లోని వ్యవసాయ భూములకు పలు చోట్ల నిర్మాణ పనులను చేపట్టారు. అలాగే ఎన్‌టిపిసి నుంచి చిన్నకాంపల్లి, వెంకట్రాంపల్లి, ఇప్పెంట మీదుగా జమాల్‌పల్లెకు ఇటీవల రూ.2 కోట్ల నిధులతో పనులను ప్రారంభించారు. ఈ రోడ్లు పూర్తయితే ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

తాగునీటి ఎద్దడికి చెక్.....

మండలంలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు సీపీడబ్ల్యూఎస్ స్కీం ద్వారా రూ. 2.50 కోట్లతో వెంకట్రాంపల్లి, చిన్న కాంపల్లి, సికెదిన్నె గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు, సంపులు ఏర్పాటు చేశారు.

నాణ్యమైన వైద్య సేవలు....



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం వైఎస్‌ఆర్ విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. గతంలో మండలానికి ఒక్క ఆరోగ్య కేంద్రం, మూడు ఆరోగ్య ఉప కేంద్రాలు ఉండేవి. ప్రస్తుతం మూడు ఆరోగ్య ఉప కేంద్రాలతో పాటు 12 విలేజ్ క్లినిక్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఒక్కొక్క క్లినిక్‌కు రూ.18లక్షలు నిధులు మంజూరు చేశారు. దీంతో గ్రామాల్లో నాణ్యమైన వైద్యం అందుతుంది.

గడప గడపకూ పథకాలు



చింతకొమ్మదిన్నె మండలంలోని 12 పంచాయితీలకు గాను జనాభా ప్రాతిపదికన 12 సచివాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల చెంతకే పాలన అందిస్తున్నారు. మండలంలోని ఒక్కొక్క సచివాలయానికి రూ. 40 లక్షలు వెచ్చించి నిర్మాణాలు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారు. సచివాలయ సిబ్బంది ద్వారా ప్రజల ముంగిటకే పథకాలు అందజేస్తున్నారు.



మండల కేంద్రంలో రీ మోడల్ చేసిన తహశీల్దార్ కార్యాలయం

ఆర్‌బీకేలతో రైతులకు వెన్నుదన్ను...

రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులతో పాటు విత్తనాలు రైతులకు అందుతున్నాయి. గత ప్రభుత్వంలో రైతులు విత్తనాలు, ఎరువుల కోసం మండల వ్యవసాయ కార్యాలయం వద్ద తెల్లవారు జామున నుంచే పడిగాపులు కాసేవారు. ప్రస్తుతం సచివాలయం వద్దనే ఆర్‌బీకేలను నిర్మించి రైతులకు అందుబాటులోకి తేవడంతో వాటి ద్వారా రైతులకు సకాలంలో సేవలు అందుతున్నాయి.





మండల కేంద్రంలో అభివృద్ధి చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

జోరుగా వైఎస్సార్‌సీపీ ప్రచారం

కడప కార్పొరేషన్: కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. శనివారం సాయంత్రం 23వ డివిజన్‌లోని నాగరాజుపేట ప్రాంతంలో మేయర్ సురేష్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల వల్ల పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎక్కువగా మేలు జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో లబ్ధి పొందిన వారంతా రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి, సీహెచ్ వినోద్, భరత్ కుమార్, మూలే సరస్వతి, రత్నకుమారి, టీపీ వెంకట సుబ్బమ్మ, విజయకుమారి పాల్గొన్నారు.

కాపునేస్తం ద్వారా అగ్రవర్ణ పేదలకు మేలు

కాపునేస్తం పథకం ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అగ్రవర్ణ పేదలకు మేలు చేశారని మాజీ మున్సిపల్ ఛైర్మెన్ హరీంద్రనాథ్ అన్నారు. శనివారం స్థానిక 6వ డివిజన్‌లోని నెహ్రూనగర్, కొండాయపల్లెల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాపునాడు రాష్ట్ర అధ్యక్షుడు వీపీ నారాయణస్వామి, ఏ. వెంకటేశ్వర్లు, దాసరి శివప్రసాద్, తోటక్రిష్ణ, సుదర్శన్‌రాయల్, శివకేశవ, శ్రీరాములు, రామక్రిష్ణ, కే. ఉమేష్, మస్తానయ్య, పత్తిరాజేశ్వరి, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

● 20వ డివిజన్ కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి డమ్మీ బ్యాలెట్‌లలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయించారు. ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివానాయక్



12వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి

● స్థానిక 12వ డివిజన్‌లోని ఫక్కీరుపల్లెలో కార్పొరేటర్ సానపురెడ్డి శివకోటిరెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కె. సుధాకర్‌రెడ్డి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

● వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అయితే నిరుపేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 25లక్షల వరకూ ఉచిత వైద్యం అందిస్తారని వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివానాయక్ అన్నారు. నాగరాజుపేటలోని పలు హాస్పిటల్స్‌లలో ఆయన ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి డా. వి. ప్రతాప్‌రెడ్డి, నగర అధ్యక్షుడు డా. సతీష్‌రెడ్డి, నగర ఉపాధ్యక్షుడు డా. పవన్ రెడ్డి, కార్యదర్శి డా. పెంచలయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలు ఒట్టి బూటకం



కడప కార్పొరేషన్ 39వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా



కడప కార్పొరేషన్ 23వ డివిజన్ నాగరాజుపేటలో ప్రచారం చేస్తున్న మేయర్ సురేష్ బాబు

కడప కార్పొరేషన్: ఈ ఎన్నికల్లో చంద్రబాబు ఇస్తున్న హామీలన్నీ ఒట్టి బూటకమని ఉప ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ కడప నియోజకవర్గ అభ్యర్థి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. శనివారం ఉదయం 31వ డివిజన్‌లోని చెన్నూరు బస్టాండు నుంచి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సాయంత్రం 39వ డివిజన్‌లోని మోచంపేటలో టీటీడీ బోర్డు సభ్యులు మాసీమ బాబుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ 2014లో ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా చంద్రబాబు అమలు చేయలేదన్నారు. ఇప్పుడు మేనిఫెస్టోలో ప్రకటించినవి కూడా చేసే అవకాశమే లేదన్నారు. ప్రస్తుత పథకాలన్నీ కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 31వ డివిజన్ కార్పొరేటర్ అజ్మతుల్లాఖాన్, 39వ డివిజన్ ఇన్‌చార్జి కమాల్‌బాషా, వైఎస్సార్‌సీపీ నాయకులు నజీర్ అహ్మద్, మున్నా, బాలక్రిష్ణారెడ్డి, పస్తం అంజి పాల్గొన్నారు.

– కడప నగరంలోని 28వ డివిజన్ మేకలదొడ్డి, శారదానిలయం ప్రాంతాల్లో కార్పొరేటర్ ఆరీఫుల్లా బాషా ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా సోదరుడు ఎస్‌బి అహ్మద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు, బ్యాలెట్ పత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ ఛైర్మెన్ మియ్యా, వైఎస్సార్‌సీపీ నాయకులు లక్ష్మినారాయణ, స్వర్ణకుమారి, సరోజమ్మ పాల్గొన్నారు.



20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి



28వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా సోదరుడు ఎస్‌బి అహ్మద్‌బాషా

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



ప్రచారం నిర్వహిస్తున్న సమతారెడ్డి

కమలాపురం: కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సతీమణి సమతారెడ్డి కమలాపురంలో ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శనివారం కమలాపురం నగర పంచాయితీ పరిధిలోని బీడీ కాలనీ, సొసైటీ కాలనీ, నాయి బ్రాహ్మణ వీధి, దర్గా వీధి తదితర ప్రాంతాలలో ఎంపీ సోదరి దివ్యా రెడ్డి, ఎంపీ బావ మరదులు దినేష్ రెడ్డి, వీరశివారెడ్డిలతో కలసి ఆమె ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. సమతారెడ్డిది సొంత నియోజకవర్గం కావడంతో అంబటి సురేష్ దంపతులు ఆమెకు పసుపు కుంకుమ, పండ్లు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న రవీంద్ర నాథ్ రెడ్డి, అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, ఇస్మాయిల్, నిఖిల్‌రెడ్డి, సాదిక్, సత్యంరెడ్డి, విజయేంద్రారెడ్డి, సునీల్ రెడ్డి, ఇర్ఫాన్, జిలానీ బాషా, షావలి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాతకు అండగా నిలుద్దాం



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

చెన్నూరు : నవరత్నాల రూపకర్త, సంక్షేమం, అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదించి ఆదరించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కోరారు. శనివారం ఆయన చెన్నూరు ఆరో వార్డు నుండి 11వ వార్డు వరకు ప్రచారం నిర్వహించారు. ఆయన ఇంటింటికీ వెళ్లి ఆ ఇంటికి జరిగిన మేలును, వచ్చిన సంక్షేమ పథకాలను వివరించారు. అలాగే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా అవినాష్ రెడ్డిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని, ప్రతి కుటుంబంలో మేలు జరిగివుంటేనే మళ్లీ వైఎస్సార్ సీపీకి పట్టం కట్టాలని చెప్పే ధైర్యం ఉన్న నాయకుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. మరోసారి మీరు అవకాశం ఇవ్వాలని కోరారు.

– ఉప్పరపల్లిలో నాయకులు త్రిలోకనాథరెడ్డి, ఎర్ర సాని మోహన్ రెడ్డి, గాజుల పల్లె జయరాం రెడ్డి, మల్లికార్జున రెడ్డి, మల్లేష్ రెడ్డి, వెంకటసుబ్బా రెడ్డి, బాబుల్ రెడ్డి, అంబరీష్ రెడ్డి, దేవేంద్ర రెడ్డి, మహేశ్వర రెడ్డి ,సూర్యనారాయణ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను కోరారు.

– ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అన్వర్ బాష, మునీర్ అహ్మద్, జుమన్, నూర్, సాదిక్ అలీ, కరీం, బషీర్ ,అబ్దుల్ రబ్, వారిష్, హస్రత్, వైఎస్‌ఆర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, జీఎన్ భాస్కర్ రెడ్డి, ఆర్‌వీఎస్‌ఆర్, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, ఎం.రవి రెడ్డి, జేసీఎస్ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి, శ్రీనివాసరాజు, గుమ్మల మధుసూదన్ రెడ్డి, మెడికల్ రవి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, నాయకులు సత్య రాజు, ప్రదీప్ కుమార్ రెడ్డి, నిత్య పూజయ్య పాల్గొన్నారు.

సంక్షేమ పాలనను ఆదరించండి



తిప్పరాజుపల్లెలో ప్రచారం చేస్తున్న రమ్యతారెడ్డి

పెండ్లిమర్రి: ప్రజా సంక్షేమానికి పాటు పడుతున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఆదరించి ఆశీర్వదించాలని పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, అల్లుడు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డిలు అన్నారు. శనివారం ఇందిరానగర్, శాంతినగర్, తిప్పరాజుపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ జగన్ మళ్లీ సీఎం అయితే అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్ రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ ఛైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, వ్యవసాయ సలహామండలి అధ్యక్షుడు రమణారెడ్డి, మాజీ ఎంపీపీ అనూరాధ, ఆగ్రో కార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రామాంజనేయరెడ్డి, ధనుంజయరెడ్డి, ఎరికల్ రెడ్డి, సిద్దారెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, బాబు రెడ్డి, గంగి రెడ్డి, రవి, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



కమలాపురం: కోగటంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ రామక్రిష్ణారెడ్డి



చింతకొమ్మదిన్నె: గ్రామస్తులకు సూచనలిస్తున్న పోలీసు అధికారులు

కమలాపురం: సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కమలాపురం సీఐ రామ క్రిష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్ రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని కోగటంతో పాటు కమలాపురం పట్టణంలోని పలు కాలనీల్లో ఏపీఎస్‌పీ బెటాలియన్ సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామని వారు ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఏపీఎస్పీ బలగాలు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

చింతకొమ్మదిన్నె : జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) లోసారి సుధాకర్ ఆధ్వర్యంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ ఎన్. సుధాకర్ పర్యవేక్షణలో శనివారం చింతకొమ్మ దిన్నె పోలీస్ స్టేషన్ పరిధిలో క్రిటికల్ గ్రామమైన ఇప్పెంటలో కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ శివశంకర్ నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.